ప్రజాశక్తి

ఆదివారం 30 మార్చి 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి పక్ష నాయకులు కె.రవీంద్ర.. ఇన్‌సెట్‌లో ఇన్‌ఛార్జి మేయర్ సజీల

గుంటూరు బడ్జెట్ సమావేశం వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ 2025-26 వార్షిక బడ్జెట్‌పై శనివారం ఏర్పాటు చేసిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడింది. సమావేశం 11 గంటలకు ప్రారంభం అవుతుందని అధికారులు ప్రకటించగా 12 గంటల వరకు అధికారులు, టిడిపి కూటమి కార్పొరేటర్లు ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. వైసిపి నుంచి 20 మంది వచ్చారు. నిర్ణీత సమయానికి సమావేశం నిర్వహించకపోవడంపై వైసిపి సభ్యులు నిరసనగా బయటకు వెళ్లిపోయారు. ఉగాది, రంజాన్ పండగల ముందు సమావేశం ఏర్పాటు చేసి సమయపాలన పాటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఉందని, అందువల్ల 11 గంటలకు మార్చారని, అయినా నిర్దేశిత సమయానికా రాలేదని 12 గంటలకు సమావేశం ప్రారంభిస్తే ఏజెండాను ఎప్పుడు చర్చిస్తారని డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు అడిగారు. కొందరు కార్పొరేటర్లు కొద్దిసేపట్లో నమాజుకు వెళ్లాల్సి ఉందని, ప్రస్తుతం ఉపవాసాలు జరుగుతుండటం, సోమవారం పండగ కావడం వల్ల పనులు ఉంటాయని పలువురు అన్నారు. వైసిపి వారు బయటకు వెళ్లిన కొద్దిసేపటికి టిడిపి కార్పొరేటర్లు, కమిషనర్ పి.శ్రీనివాసులు, ఇతర అధికారులు సమావేశం హాలులోకి వచ్చారు. వెంటనే టిడిపి పక్షం నాయకుడు కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ కొందరు కార్పొరేటర్లు నమాజు వెళ్లాలంటున్నారని, వాయిదా వేస్తే మంచిదని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆదివారం ఉగాది, 2లో

సాగర్‌లో పర్యాటకాభివృద్ధికి రూ.25 కోట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నాగార్జునసాగర్‌లో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద '(ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్' ఉప పథకం) నాగార్జున సాగర్‌కు రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో సాగర్ ప్రాంతంలో బౌద్ధ నేపథ్య ఉద్యానవనాలు, బౌద్ధ చిహ్నాలు, రెస్టారెంట్లు, కంపార్ట్‌మెంట్‌లతో బయో-టాయిలెట్లు, సీసీటీవి, నిఘా వ్యవస్థ అభివృద్ధి, వెబ్‌సైట్ అభివృద్ధి, ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫారమ్, 3డి హోలోగ్రామ్ సిస్టమ్, లైవ్ ఇంటరాక్టివ్ టచ్ పట్టిక, శిక్షణలు, సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌లు, గ్రీన్‌పార్క్‌లు వంటి వాటిని అభివృద్ధి చేయనున్నారు. ఈ పథకాన్ని ఏడాదిలోపే ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్తిచేసేలా నిర్ణయించారు.



పండగ వాతావరణంలో ఎడ్ల పందేలు

ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి మనోహర్ 2లో



విలేకర్లతో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

పల్నాడును అన్ని విధాలా ఆదుకోవాలి

- ఏప్రిల్ చివరి వరకూ సాగునీరివ్వడంతోపాటు పంటలను మద్దతు ధరలకు కొనాలి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అన్ని విధాల వెనుకబడిన పల్నాడు జిల్లా సమగ్రాభివృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శనివారం ఆయన విలేకర్లఓ మాట్లాడారు. ఏప్రిల్ చివరి వరకు సాగునీరిచ్చి పైర్లను కాపాడాలని, పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరారు. మిర్చికి రూ.25 వేలు, కందులు, మినుములు, ఇతర అపరాలకు మద్దతు ధర ప్రకటించి, 2లో



రంజాన్ సమయాలు

ఇఫ్తార్ : 6.25 (ఆదివారం - సాయంత్రం)

సహర్ : 4.48 (సోమవారం - ఉదయం)



పాస్టర్ ప్రవీణ్ మృతిపై కెవిపిఎస్ కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : పాస్టర్ ప్రబీణ్ మృఇపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మండలంలోని నిడమర్రులో శుక్రవారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జొన్నకూటి నవీన్ ప్రకాష్, ఉపాధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మైనార్టీలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్, మణిపూర్ సంఘటనలు బిజెపి మతోన్మాదానికి ప్రతీకలని, నేడు ఆంధ్ర రాష్ట్రాన్ని మరో ప్రయోగశాలగా మార్చే కుట్రలో భాగమే పాస్టర్ ప్రవీణ్ మృతి అని చెప్పారు. దీని వెనుకనున్న కుట్ర కోణాన్ని బహిరంగ పరచాలని, ఇటువంటి అమానుష సంఘటనలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజ్ మాట్లాడుతూ మతోన్మాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మణిపూర్‌లో మత ఘర్షణలు తీవ్రస్థాయికి చేరుకొని రాష్ట్రపతి పాలన దాకా వెళ్ళిందని గురు చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్, ప్రజాసంఘాల నాయకులు కె.స్టాలిన్, ఎం.అంకమ్మరావు, మరియదాసు, కె.వీరయ్య, ఎం.సిరిబాబు, జి.లోకయ్య, ఎం.కోటేశ్వరరావు, కళ్యాణ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : బాలికను మోసం చేసి వివాహం చేసుకున్న ఘటనలో గుంటూరు గుజ్జనగుండ్లకు చెందిన కోడూరు సంజయ్‌పై పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు అయింది. పోలీసుల కథనం ప్రకారం... పట్టాభిపురం ప్రాంతంలో ఒక దుకాణంలో పనిచేసే సంజయ్ అదే ప్రాంతంలో పండ్ల విక్రేత కుమార్తెను ప్రేమిస్తున్నానని నమ్మించి పెద్దలకు చెప్పకుండా వివాహం చేసుకున్నాడు. కొద్ది రోజులు కాపురం చేసిన తరువాత బాలికతో వివాదాలు రావడంతో ఆమె పట్టాభిపురం పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. శనివారం నిందితుణ్ణి అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు విధించినట్లు సిఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు.

గుంటూరు బడ్జెట్ సమావేశం వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం రంజాన్ కనుక అందరికి పనులు ఉంటాయన్నారు. గంటలో సమావేశం అయిపోతుందని కోరం ఉంది కదా ఇబ్బంది లేదని అన్నారు. ఇదే సమయంలో ఇన్‌ఛార్జి మేయర్ షేక్ సజీల సభలోకి ప్రవేశించి అధ్యక్షత స్థానంలో కూర్చున్నారు. ఆమె ప్రారంభ ఉపన్యాసం చేయగానే వైసిపి కార్పొరేటర్లు తిరిగి సమావేశంలోకి వచ్చారు. ఏజెండాలో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలను కార్పొరేషన్ అధికారి చదువుతుండగా వైసిపి కార్పొరేటర్లు పండగల అంశాన్ని ఇన్‌ఛార్జి మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. మేయర్ ఇరుపక్షాల అభిప్రాయాలను కోరారు. రవీంద్ర, వైసిపి నుంచి మహమూద్, డైమండ్‌బాబు, బూసి రాజలత తదితరులు మాట్లాడుతూ సమావేశాన్ని వాయిదా వేయాలని కోరగా వాయిదా వేస్తున్నట్లు ఇన్‌ఛార్జి మేయర్ ప్రకటించారు. తదుపరి సమావేశం తేదీని త్వరలో తెలియజేస్తామన్నారు. అంతకుముందు ఇన్‌ఛార్జి మేయర్ షేక్ సజీలా అధ్యక్షతన ప్రారంభమైన సమావేశంలో 2024-25 సవరణ బడ్జెట్, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంచనాల బడ్జెట్‌ను ప్రతిపాదించారు. మొత్తం రూ.1018.23 కోట్ల అంచనాలతో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.516.04 కోట్ల అంత్యనిల్వ ఉంటుందని తెలిపారు. మొత్తంగా రూ.1534.27 కోట్లతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదించారు. 2024-25 అంచనాల బడ్జెట్ మొత్తం రూ.923.47 కోట్లుగా చూపారు. సవరణ బడ్జెట్‌లో రూ.665.73 కోట్లుగా తాజా అంచనాల్లో చూపారు. అంత్యనిల్వ రూ.670.23 కోట్లతో బడ్జెట్ ప్రారంభం అవుతుందని అధికారులు ఏజెండాలో తెలిపారు.

పల్నాడును అన్ని విధాలా ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా కొనాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ విధి విధానాలు రూపొందించలేదన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించకుండానే బనకచర్లతో పాటు 100 గ్రామాలకు తాగునీరు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే వరికపూడిసెలను నిర్మిస్తామంటున్నారని, కేంద్ర అటవీ శాఖకు అనుమతులకు చెల్లించాల్సిన రూ.14 కోట్లను చెల్లించి, ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యా పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో ప్రభుత్వ రంగంలో యూనివర్సిటీ, నియోజకవర్గానికి ఒక డిగ్రీ కాలేజీ, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. స్కీం వర్కర్లపై పెరిగిన రాజకీయ వేధింపులను అరికట్టాలని, నకరికల్లు మండలంలో ఆత్మహత్య చేసుకున్న అంగన్వాడీ ఫాతిమా బేగం కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ఏ సేవలు చేస్తున్నారని ప్రశ్నించారు. సాగర్ ఆయకట్టు కింద లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని, మూడేళ్లుగా సాగునీరు సక్రమంగా ఇవ్వకపోవడంతో వరిసాగు చేపట్టని రైతులు ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసిన నేపథ్యంలో ఖరీఫ్ రబీలో వరి సాగు చేశారని తెలిపారు. వ్యవసాయ రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు ఎ.ప్రసాదరావు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో ఎడ్ల పందేలు

- ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి మనోహర్
- మూడు రాష్ట్రాల నుండి ఎడ్ల జతలు







ప్రజాశక్తి-తెనాలిరూరల్

దృఢమైన శరీరం, నడకలో రాజసం, పందెంలో పౌరుషంతో దేశం గర్వించదగ్గ ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన చూస్తుంటే పండగ వాతావరణం కనిపిస్తోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రాంగణంలో ఒంగోలు జాతి జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్, ఆలపాటి శివరామకృష్ణయ్య విగ్రహాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. ఎడ్లబండిపై ప్రేక్షలకు అభివాదం తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ యాంత్రికరణ లేని రోజుల్లో వ్యవసాయానికి అండగా నిలిచిన ఎడ్లను ప్రోత్సహిస్తూ ఈప్రాంత సంస్కృతిని ముందుకు తీసుకెళు తున్న రాజేంద్రప్రసాద్ అభినందనీయులన్నారు. మూడు రాష్ట్రాల నుంచి తరలివస్తున్న పోటీదారులకు ఆతిథ్యమిస్తూ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు చెప్పారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇలాంటి ఔత్సాహిక గ్రామీణ పోటీలు కరువయ్యాయన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ వైజ్ఞానిక ప్రదర్శనలు, ఉద్యాన ప్రదర్శనలు, వ్యవసాయ యంత్రాల ప్రదర్శనతో పాటు అనుభవజ్ఞులైన వ్యవసాయ శాస్త్రవేత్తలతో శిక్షణ తరగతులు నిర్వహించడం ముదావహమన్నారు. అనంతరం నక్కా ఆనందబాబు మాట్లాడారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, ఆంధ్రప్రదేశ్ మహిళ కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ ఎస్.రాజకుమారి, లిడ్ క్యాప్ ఛైర్మెన్ పి.మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు పాల్గొన్నారు.

ఆదరణ లేని కోర్సులకు మంగళం.. బడ్జెట్‌కు ఆమోదం..

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత ఐదేళ్ల క్రితం ప్రారంభించిన సెల్ఫీ సపోర్ట్ కోర్సులలో ఆదరణ లేని కొన్ని కోర్సులను మూసివేసేందుకు అకడమిక్ సెనేట్ నిర్ణయించింది. ఈ మేరకు శనివారం జరిగిన 89వ అకడమిక్ సెనేట్ సమావేశంలో సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముందుగా వర్సిటీ 2025-26 వార్షిక బడ్జెట్‌తో పాటు కొన్ని నూతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి గాను తొలుత రూ.69 కోట్ల 52 లక్షల బ్లాక్ గ్రాంట్‌గా ఆ తరువాత అదనపు గ్రాంట్ కింద రూ.14 కోట్ల 50 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. విదేశీ విద్యార్థులను ఆకర్షించేందుకు 2024-25 విద్య సంవత్సరానికి రూ.కోటి 75 లక్షల కేటాయించినట్లు తెలిపారు. అవార్డులు అందించేందుకు రూ.63.50 లక్షలు, అకడమిక్ ఎగ్జిబిషన్ నిర్వహణకు రూ.40 లక్షలు, సదస్సులు, వర్క్ షాపులు సింపోజియాల నిర్వహణకు రూ.కోటి, లైబ్రరీలో పుస్తకాలు, జర్నల్స్ పీరియాడికల్స్, ఎలక్ట్రానిక్ బుక్స్, లైబ్రరీలో సౌకర్యాల నిమిత్తం రూ.95 లక్షలు కేటాయించారు. విభిన్న ప్రతిభావంతులకు, మహిళ విద్యార్థినులకు నగదు అవార్డు ఇచ్చేందుకు రూ.3 లక్షలు, రీసెర్చ్ సెంటర్ల నిర్వహణకు 96 లక్షలను కేటాయించినట్లు తెలిపారు. రీసెర్చ్ పబ్లికేషన్, పేటెంట్ హక్కులకు రూ.30 లక్షలు, రీసెర్చ్ సెంటర్ల నిర్వహణకు రూ.96 లక్షలను కేటాయించినట్లు వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న బాలుర, బాలికల వసతి గృహాల కొనసాగింపునకు రూ.12 కోట్లు కేటాయించగా కంప్యూటర్ సైన్స్ కోర్సులకు నూతన భవన నిర్మాణానికి రూ.28 కోట్ల 75 లక్షలకు బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టారు. ఐసిటి సర్వీసెస్ సేవల నిమిత్తం న్యూఢిల్లీ డెబ్ ఆదేశాల మేరకు రెండు కోట్లు ఖర్చు చేయనున్నారు. రూసా కింద 51 ప్రాజెక్టులు శాంక్షన్ అయ్యాయి. ప్రభుత్వం అందించే బ్లాక్ గ్రాంట్‌ను రూ.84 కోట్ల నుంచి రూ.170 కోట్లకు పెంచాలని కోరారు. ఎంబీఏ మీడియా మేనేజ్మెంట్, ఎల్ఎల్ఎమ్ కోర్సులో లా ఆఫ్ క్రైమ్స్ లేబర్ అండ్ ఇండస్ట్రియల్ కోర్సులను మూసివేస్తున్నట్లు రెక్టార్ రత్నషీలామణి వెల్లడించారు. ఇంకా ప్రారంభించని ఎంటెక్ ఇరిగేషన్ అండ్ వాటర్ రీసెర్చ్ ఇంజనీరింగ్, బిఏ డాన్స్, బిఏ ప్లానింగ్, బిఏ డిజైన్, సర్టిఫికెట్ కోర్సులుగా ఉన్న భరతనాట్యం, కూచిపూడి, ఎంబీఏ టెక్నాలజీ మేనేజ్మెంట్లను కూడా రద్దు చేస్తున్నట్లు వివరించారు. దూర విద్యలో ఎంఎల్ఐఎస్‌సి, బిఎల్ఐసి కోర్స్ రెన్యువల్ కోసం రెగ్యులర్‌లో కొనసాగించేందుకు అకడమిక్ ఆమోదించింది. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ ప్లస్ పిజి కోర్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెసి ఆయిల్స్ పార్ట్స్, పెట్రో ప్రోడక్ట్ వంటి నూతన కోర్సులను ప్రవేశ పెట్టమన్నారు. బీఎస్సీలో ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ కోర్స్ కూడా రెగ్యులర్ విధానంలో ప్రారంభానికి నిర్ణయించినట్లు రిజిస్ట్రార్ జి.సింహాచలం వెల్లడించారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు :

టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పల్నాడు జిల్లా వ్యాపంగా ఆ పార్టీ శ్రేణులు వేడుకలు, సేవా కార్యక్రమాలు చేశాయి. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు జెండాలను ఎగురవేయడంతోపాటు ఎన్‌టిఆర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఇందులో భాగంగా నరసరావుపేటలోని టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు రోడ్డులోని కార్యాల యంలో ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కోడెల నివాసంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ పూలమాలలేసి నివాళు లర్పించారు. వినుకొండలోని టిడిపి కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కేక్‌ను కట్ చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాచర్ల పట్టణంలోని పలువార్డుల్లో జెండాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎగురువేశారు. వెల్దుర్తిలో వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే హాజరయ్యారు. విజయపురిసౌత్‌తో టిడిపి మాచర్ల మండల అధ్యక్షులు నేరేటి వీరాస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. పెదకూరపాడులో టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. క్రోసూరులో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ కాంద్రు కాశయ్య ఆధ్వర్యంలో వేడుకలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హాజరయ్యారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాలు, పండ్లు పంపిణి చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే ప్రవీణ్ పూలమాల లేశారు. సత్తెనపల్లి మండలం నందిగామలో ఎన్‌టిఆర్ విగ్రహానికి గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, సర్పంచ్ బి.రమాదేవి పూలమాలలేశారు.



వినుకొండలో



క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

నేషనల్ ఆర్చరీ చాంపియన్షిప్ ముగింపు ఉత్సవాల్లో వివిఐటియు ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

ప్రజాశక్తి - పెదకాకాని : నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి అంతర్జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ నేషనల్ ఆర్చరీ చాంపియన్షిప్ పోటీలు శనివారం ముగిశాయి. వివిఐటియూ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ విజేతలు బహుమతులు అందించారు. పోటీల్లో దేశంలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 900 మంది ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-13, అండర్-15 విభాగాలుగా నిర్వహించిన పోటీల్లో జార్ఖండ్, తమిళనాడు, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్చర్లు అత్యధికంగా పతకాలు సాధించారు. విజేతలు ఇండిన్ ఆర్చరీ మిని సబ్ జూనియర్ టీమ్‌కు ఎంపిక కానున్నారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేవ్ ఆర్చరీ జనరల్ సెక్రటరీ 2030లో ఇండియాలో జరగనున్న పారా ఒలింపిక్స్ టోర్నమెంట్ నందు ఆర్చరీ క్రీడకు ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్యం ఇవ్వనున్నదని, అది వివిఐటి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఎకోబ్లిస్ ఇండియా సంస్థ సిఇఒ ఎవిపిఎస్ చక్రవర్తి, ఏపీ అర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెరకురి సత్యం, వివిఐటియూ డెరెక్టర్ డాక్టర్ ఆర్.నవీన్, భారత ఆర్చరీ క్రీడాకారుడు కె.వెంకటాద్రి, వివిఐటియూ ఫిజికల్ డైరెక్టర్ డా.ఎన్.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



ఉపవాస దీక్షలు చేస్తున్న క్రైస్తవులకు ఎంఎంఎం కళాశాల ఆధ్వర్యంలో విందు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామ అంబేద్కర్ నగర్ పరిశుద్ధ పౌలు లూథరన్ చర్చిలో శుక్రవారం రాత్రి ఈస్టర్ సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న క్రైస్తవులకు నరసరావుపేట ఎంఎంఎం కళాశాలల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య పథ్వీరాజ్ విందు ఏర్పాటు చేశారు. పాస్టర్ యు.ప్రేమరాజు, డిబిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారానికి ఎంపికైన కాటూరి

ప్రజాశక్తి - తెనాలి



రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలలో సుప్రసిద్ధులకు అందించే ఉగాది పురస్కారానికి పట్టణానికి చెందిన ప్రముఖ శిల్పి, సూర్య శిల్ప శాల నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వ రరావు ఎంపికయ్యారు. కళా రంగంలో కాటూరి ఎంపిక కాగా, బాల సాహిత్యంలో రూరల్ గ్రామం నందివెలుగు చెందిన అలపర్తి వెంకట సుబ్బారావు ఎంపికయ్యారు. ఆదివారం విజయ వాడలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా వారు ఈ పురస్కారాలను అందుకోనున్నారు.

ముస్లిములకు మైనార్టీ శాఖ ఇఫ్తార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక పట్టాభిపురంలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు , ఇన్ఛార్జి మేయరు సజీలా, రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు , ఇన్చార్జి మేయరు సజీలా, రాష్ట్ర మాదిగ వెల్ఫేర్, కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ముస్లిం సోదరులకు ముందస్తు రంజాను పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి షేక్ రోషన్ జమీర్ భాషా, కూటమి నాయకులు షేక్ షౌకత్ పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బలహీన వర్గాలకు అండగా పుట్టిన పార్టీ టిడిపి అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, గల్లా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, పలువురు సీనియర్ నాయకులు హాజరు అయ్యారు. ముందుగా కార్యాలయ ఆవరణలో టిడిపి జెండాను జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పేదలకు మేలు చేస్తున్నారని తెలిపారు. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యాని, టిడిపి నాయకులు హరిబాబు, కనపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లిలోని స్థానిక లోకేష్ కళా క్రీడాప్రాంగణంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. వేడుకలకు ఏపీ నాటక అకాడమీ చైర్మన్ కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో లోకేష్ కళా క్రీడాప్రాంగణ కమిటీ సభ్యులు కోగంటి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, కోగంటి ప్రసాద్, స్థానిక టీడీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుంచనపల్లి గ్రామంలో స్థానిక టీడీపీ కార్యాలయంలోనూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు గుమ్మడి హాజర య్యారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్యులు అమరా సుబ్బారావు, మన్నవ సత్యనారాయణ, శేషు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గుండిమెడ, కుంచనపల్లిలో టిడిపి ఆవిర్భావదినోత్సవం ఘనంగా నిర్వహించారు. గుండిమెడసెంటర్‌లో టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఎన్టీఆర్ చిత్రపటానికి ఇతర టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండిమెడ రమేష్ బాబు, చిగురు పాటి సుబ్బారావు, కార్యదర్శి కొల్లి శేషు, అమరా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

బుల్లా రాజారావుకు డాక్టరేట్

ప్రజాశక్తి - మంగళగిరి



విజయవాడ ప్రభుత్వ ఠాగూరు గ్రంథాలయంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక, సేవా సంస్థ దుగ్గిరాల పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పరిషత్తు 37వ వార్షికోత్సవం, ఉగాది సందర్భ ంగా జాతీయ స్థాయి ఉగాది కవి సమ్మేళనం, మహాకవి జాషువా విశిష్ట పురస్కారాలు, గౌరవ డాక్టరేట్స్ తదితర ప్రధానోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా మంగళగిరి చెందిన ఆంధ్రప్రదేశ్ చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావుకు సామాజిక సేవా కార్యక్రమా లకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. పరిషత్తు అంతర్జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పీ యోహాను చేతుల మీదుగా రాజారావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బుల్లా మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరాల నుంచి దళిత సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలు, 40 సంవత్సరాల నుంచి విజిలెన్స్ పత్రిక సంపాదకునిగా చేస్తున్న సేవలను గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన పరిషత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



మోహన్ రావును ఉగాది పురస్కారంతో సత్కరిస్తున్న నిర్వాహకులు

మోహన్‌రావుకు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణానికి చెందిన లక్ష్మీనరసింహస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్, ప్రిన్సిపల్ మేకల మోహన్‌రావును శుక్రవారం రాత్రి గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో అన్నమయ్య కళా వేదికలో కళ విపంచి, ఆరాధన ఆర్ట్స్ అకాడమీ, నటరత్న కళాపరిషత్ సంస్థల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఉగాది పురస్కారాలతో సత్కరించడం జరిగింది. అందులో మంగళగిరికి చెందిన విద్యావేత్తగా మేకల మోహన్‌రావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జీఎస్ పార్థసారథి, జిల్లా న్యాయమూర్తి శరత్ బాబు, ప్రముఖ సినీ నటులు సుబ్బరాయ శర్మ పాల్గొన్నారు.

116 రోజుకు చేరిన ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 116 రోజులకు చేరుకున్నాయి. దీక్షల్లో కే అగ్గయ్య, ఎన్ సుబ్బారావు, ఎండి ఇస్మాయిల్, ఎం గురవయ్య కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వాన్ని అడుగుతున్నది బిక్ష కాదని, తమకు రావాల్సిన కష్టార్జితంలో భాగమని చెప్పారు. న్యాయస్థానాలు కూడా ధ్రువీకరించాలని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తమకు రావలసిన బకాయిలు వెంటనే వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, రమాదేవి, వై యెహెూషువ , ఈ శారమ్మ, ఎస్ కే ఇమాంబి, ఎం శివకుమారి, ఎం సామ్రాజ్యం, డి బేబీ మ్మ , యు కాశమ్మ పాల్గొన్నారు.

సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానమ్మపేట శశి వేదికలో శనివారం సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి శశి గ్రూప్ చైర్మన్ ఉప్పల వరదరాజులు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పురస్కారాలు అందజేశారు. వివిధ రంగాలలో పురస్కారాలు అందుకున్న వారిలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉప్పలపు పవని ప్రియాంక, శ్రీశైల భక్త సేవా సమితి అధ్యక్షులు ఆళ్ల వెంకటసుబ్బయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ గంజి శివ భుజంగ ప్రభాకర్ రావు, కైలాసగిరి క్షేత్ర నిర్వాహకులు శ్రీకాకొలను లక్ష్మీనారాయణ గుప్తా, ప్రముఖ కూచిపూడి నర్తకి ఆరాధ్యుల తేజస్విని ప్రఖ్య, ఐజెయు నాయకులు ఒ మార్కండేయులు ఉన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులను సన్మానించడం అభినందనీయమని సొసైటీ అధ్యక్షుడు కంకిపాటి రమేష్ నుఅభినందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- తాడేపల్లి : సీతానగరం రైల్వే సమీపంలోని పాడు పడ్డ రైల్వే క్వార్టర్స్ గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటన జరిగి వారం రోజులు అయ్యి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. శవం పూర్తిగా కుల్లిపోయి ఉన్నట్లు ఆర్పిఎఫ్ పోలీసులు గుర్తించి తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. విఆర్ఓ ప్రభాకర్ ఫిర్యాదు మేరకు తాడేపల్లి ఎస్ఐ జె శ్రీనివాస రావు శవాన్ని పోస్టుమార్టం కోసం మంగళగిరి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని పడిపోయిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక కొత్తపేటలోని రెడ్ క్రాస్ భవనం కూడలిలో ఒక లారి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో పడిపోయింది. ఫలి తంగా మెయిన్ వైర్లు తెగిపోయి ఆ ప్రాంతంలో ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్థానికులు విద్యుత్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో సిబ్బంది ఉదయం నుంచి మరమ్మతులు చేస్తున్నారు. ఎండ తీవ్రతకు విద్యుత్ సరఫరా నిలిచిపో వడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర అసౌకర్యానికి గుర య్యారు. విద్యుత్ డి ఈ అశోక్ కుమార్ వివరణ కోరగా మరమ్మతులు దాదాపు పూర్తయ్యాయని, విద్యుత్ సరఫరా శనివారం రాత్రికి పునరుద్ధరించనున్నట్లు చెప్పారు.

చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డుకు తరలించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల కనిపించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం కమిషనర్ రెడ్డిపాలెం, గోరంట్ల, ఇన్నర్ రింగ్‌రోడ్, భారత్ పేట ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పను లను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మెరు గైన పారిశుధ్య పనుల కోసం కార్మికుల రేషనలైజేషన్, ప్రత్యేకంగా అదనపు కార్మికులు, వాహనాలు, పుష్ కాట్స్ అందుబాటులో ఉంచామన్నారు. పుష్ కాట్‌ల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్‌కు తరలించా లన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో నూత నంగా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించి, డ్రైన్ నిర్మాణ అనంతరమే రోడ్ నిర్మించాల న్నారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబిని పరిశీలించి, బ్రిడ్జిపై డస్ట్ పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఎస్‌ఎస్ సోమశేఖర్, ఏఈలు, శాని టరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదార్లకు హెల్మెట్ తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ద్విచక్ర వాహనదారులు ఆశించిన స్థాయిలో హెల్మెట్ వినియోగించకపోవడం ఆందోళనకరమని, తప్పకుండా హెల్మెట్ వాడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే గుర్తించిన 34 బ్లాక్ స్పాట్లలో వాహనదారులు రాత్రి వేళల్లో సైతం గమనించే విధంగా సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలన్నారు. 3256 సిసి కెమెరాలతో నిర్వహిస్తున్న రహదారి సర్వేలెన్స్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలన్నారు. 18 ఏళ్ల లోపు యువత వాహనాలు నడపడం, అధిక వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

డ్రగ్స్ నివారణ కోసం ఈగల్ క్లబ్స్


జిల్లాలో ఈగల్ క్లబ్స్ ద్వారా డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని కలెక్టర్ చెప్పారు. నార్కోటిక్స్ నియంత్రణ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కళాశాలలో ఔత్సాహిక విద్యార్థులు, తల్లిదండ్రులతో ఈగల్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులలో డ్రగ్స్ వినియోగాన్ని నియంత్రించేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. డ్రగ్స్ వినియోగంపై ఈగల్ క్లబ్స్ సమాచారం అందిస్తాయన్నారు. ఆహ్లాదం కోసం కళాశాల విద్యార్థులు అవలంబిస్తున్న నూతన మార్గాలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తుల ప్రవర్తనపై అవగాహన కోసం పోలీసు, ఎక్సైజ్ శాఖలు ప్రత్యేకంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. హైవేలపై అనుమానాస్పద ప్రాంతాల్లో వాహనాల నిలుపుదల, పాన్ షాపుల వద్ద అసాధారణ అమ్మకాలను గుర్తించాలని, డ్రగ్స్ బాధితుల కోసం జిల్లా వైద్యశాలలో డీ అడిక్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

నేడు అమరావతికి పి-4 లబ్ధిదారులు

ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్య పథకమైన పి4 కార్యక్రమానికి జిల్లా నుండి 500 మంది లబ్ధిదారులను 14 బస్సుల్లో అమరావతి పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అమరావతికి పేదరికంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థిని విద్యార్థులు, రైతులు, వేతన జీవులను పంపనున్నట్లు తెలిపారు. జిల్లాకు నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి మురళిని నియమించారన్నారు. సిపిఒ మొబిలైజేషన్ ఏర్పాట్ల పర్యవేక్షణకు డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు, వ్యవసాయ అధికారి లబ్ధిదారులను ఎంపిక చేశారని తెలిపారు. పి4 సర్వేలో మొబైల్ యాప్ ద్వారా ప్రతి కుటుంబం నుంచి 27 ప్రశ్నలకు వివరాలు సేకరించారని, ఈ సర్వే పరిధిలోకి వచ్చే కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ లేని వారు, తాగునీరు అందుబాటులో లేనివారు, బ్యాంకు వ్యక్తిగత ఖాతా లేనివారు, కుటుంబంలోని వ్యక్తులకు ఎటువంటి సంపాదన, ఆదాయ వనరులు లేనివారు, గ్యాస్ కనెక్షన్ లేనివారు, పక్కా ఇల్లు, టెలివిజన్, ఫ్రిడ్జ్, ఏసి, ల్యాప్ టాప్ వంటి గృహోపకరణాలు లేనివారిని అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో జెసి సూరజ్ దనుంజయ్ గనోరె, డిఆర్‌ఒ ఇ.మురళి, ఆర్ అండ్ బి ఈఈ రాజా నాయక్, ఆర్డీఓ మధులత, జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి, జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ పాల్గొన్నారు.



హెల్మెట్ వినియోగంపై కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్


విద్యుత్ ఎఇకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - అమరావతి : ప్రజలపై విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని, సెకి ఒప్పందాన్ని రద్దు చేస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపేస్తామని చెప్పిన చంద్రబాబు పూర్తిగా మాట తప్పారని అన్నారు. సూపర్-6 పథకాలను విస్మరించారన్నారు. ఉపాధి లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రకరకాలుగా ఆర్థిక భారాలు మోపుతున్నారని విమర్శించారు. అనంతరం విద్యుత్ ఎయికి వినతిపత్రం ఇచ్చారు. మొహిద్దీన్‌వలి, సిహెచ్ మురహరి, టి.సూరిబాబు, డి.ప్రసాద్, రఫీ, పౌలు పాల్గొన్నారు.



బిపిసిఎల్ పైప్‌లైన్ బాధిత రైతులతో సమావేశం

ప్రజాశక్తి - నకరికల్లు : భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్ లైన్ కింద మండలంలోని నరసింగపాడు గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులు, సంస్థ ప్రతినిధులతో తహశీల్దార్ పుల్లారావు స్థానిక సచివాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. బాధిత రైతులకు సెంటుకు రూ.10 వేలు చొప్పున ఇస్తారని చెప్పగా రైతులు అంగీకరించలేదు. రూ.15 వేలు కావాలని, పంట పూర్తిగా కోసిన తర్వాత పనులు చేపట్టి ఆ సందర్భంలో తమను తప్పనిసరిగా పిలవాలని డిమాండ్ చేశారు. ఇందుకు అధికారులు, ప్రతినిధులు అంగీకరించారు.

నవోదయకు ఎంపికైన 'కేరళ మోడల్' విద్యార్థులకు ఎంఇఒ అభినందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : మండల కేంద్రమైన రొంపిచర్ల బిసి కాలనీలోని కేరళ మోడల్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు జవహర్ నవోదయకు ఎంపికవగా వీరితోపాటు ప్రిన్సిపాల్ గెల్లి గాలిరెడ్డిని శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఇఒ డి.బ్రహ్మేశ్వరరావు అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పిన కేరళ మోడల్ స్కూల్ నుండి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా విద్యార్థులు నవోదయకు ఎంపికవడం అక్కడి ఉత్తమ బోధన విధానాలకు నిదర్శనమన్నారు. ప్రిన్సిపాల్ గెల్లి గాలిరెడ్డి మాట్లాడుతూ తమ స్కూల్ లో ఒత్తిడి లేని విద్యా బోధనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టడం ద్వారా విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణల దిశగా ముందుకు వెళతారన్నారు. నూతన ఆలోచనలు కలిగేలా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేలా విద్యా బోధన సాగిస్తున్నామన్నారు. అనంతరం కేరళ మోడల్ స్కూల్‌లో జరిగిన అభినందన సభలో విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు హుస్సేన్, వెంకట్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు చంద్రరాజు, నాగరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




కఠినంగా మోటారు వాహన చట్టం అమలు

- 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి సత్య శ్రీ
- పోలీసులు, రవాణా శాఖాధికారులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మోటారు వాహన చట్ట నిబంధనలను కఠినంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాలు వాటిల్లకుండా, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రవాణా శాఖ అధికారులకు 13వ అదనపు జిల్లా కోర్టు న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ సూచించారు. మోటారు వాహన చట్టంలో వచ్చిన నూతన నిబంధనలపై హైకోర్టు ఆదేశాల మేరకు స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, పోలీసులకు, రవాణా శాఖ అధికారులకు శనివారం అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని, గూడ్స్ వాహనాలలో ప్రయాణించే వారిపై, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపే వారిపై, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించే వారిపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. చట్టంలో రూపొందించిన నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయనే విషయం ప్రజలు గమనించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలో ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘించిన వారికి బాధ్యతాయుత స్థానంలో ఉన్నవారు సిఫారసులు చేయొద్దని చెప్పారు. వాహనాలపై జర్నలిస్టు, డాక్టరు లాయరు అని అనధికారికంగా స్టిక్కర్లు వేసేవారిని పోలీసులు క్షుణంగా తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్ నరసరావుపేటలోని అన్ని పోలీసు స్టేషన్ల పోలీసు సిబ్బంది, ఇన్సూరెన్స్ సంస్థల న్యాయవాది ఎం.హరీష్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.



గుత్తా అంకమ్మ చౌదరికి ఉత్తమ కార్యకర్త అవార్డు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుత్తా అంకమ్మ చౌదరి శనివారం ఉత్తమ కార్యకర్త అవార్డును అందుకున్నారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి కార్యకర్తలను గుర్తిస్తూ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన అవార్డును నరసరావుపేటలోని జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అందజేసి గుత్తా అంకమ్మ చౌదరిని సత్కరించారు. అంకమ్మ చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో విద్యార్థి దశ నుండి టిడిపి విస్తరణకు పాటుపడ్డానన్నారు. ప్రస్తుతం భువనచంద్ర టౌన్‌హాల్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నానన్నారు. అవార్డుకు ఎంపిక చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

మాచర్ల అభివృద్ధికి 100 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం

తాగునీటి పనులకు మేలో సిఎం చంద్రబాబు శంకుస్థాపన : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజా అవసరాల నిమిత్తం 100 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంట భూములను అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఆక్రమణలకు గురైన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ, చెరువు, కుంట పోరంబోకు భూములను ఆక్రమించుకుని విలాసవంతమైన భవనాలను హైడ్రా కూల్చివేసినట్లుగా మాచర్లలో కూడ కూల్చివేతలు ఉంటాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో 3, 6 సెంట్ల పిడబ్ల్యుడి భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. మాచర్ల మున్సిపాలిటి పరిధిలో భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ ఉంటుందన్నారు. డ్రోన్ ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ భూములకు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జల్‌జీవన్ మిషన్ కింద మాచర్లకు రూ.1100 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందించే పనులకు మే నెలలో సిఎం చంద్రబాబు ద్వారా శంకుస్థాపన చేయిస్తామని అన్నారు. బుగ్గవాగు రిజర్వాయర్ నుండి మాచర్ల టౌన్‌కు మంచినీరు తరలించేందుకు కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం ద్వారా రూ.100 కోట్లతో స్కీమ్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మాచర్ల మున్సిపల్ క్వారీలో అవసరమైన తాగునీరు అందుబాటులో ఉందన్నారు. ఎంఎల్ఎ వెంట మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ డి.వేణుబాబు, తహశీల్దార్ కిరణ్‌కుమార్ ఉన్నారు.


కార్మికులు, యూనియన్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

పిన్నెల్లి ఇంట్లో పనికి మున్సిపాల్టీ జీతం ఎందుకివ్వాలి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లో పని చేసి మున్సిపాలిటి వారిని జీతాలు ఇవ్వమని ఎలా అడుగుతారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలోని తాగునీరు సరఫరా చేసే పంప్‌హౌస్‌ను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. అక్కడ ఆయన్ను యూనియన్ నాయకులు కలిసి అవుట్ సోర్సింగ్ కార్మికులను పనుల్లోకి తీసుకోవటం లేదని వివరించారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ పైవిధంగా వ్యాఖ్యానించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస

ఇంజినీరింగ్ అధికారుల వైఫల్యం పై ఘాటు విమర్శలు - పనిచేయని వారిని మార్చుకుంటామంటూ చైర్పర్సన్‌కు వినతి


కమిషనర్ను నిలదీస్తున్న కౌన్సిలర్ రామయ్య


చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి - తెనాలి

వార్డులో జరిగే అభివృద్ధి పనులపై కౌన్సిలర్లకు సమాచారం ఉండదు. అధికారులు కనీసం ప్రోటోకాల్ కూడా పాటించటం లేదు. ఇష్టానుసారం వ్యవహరి స్తున్నారు. ఫిర్యాదు చేస్తే పట్టించుకునే తీరిక లేకుండా వ్యవహరి స్తున్నారు. ఈ పరిస్థితి సరైంది కాదని టిడిపి, వైసిపి కౌన్సిలర్లు సమావేశంలో ధ్వజమెత్తారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం శనివారం కౌన్సిల్ హాల్ లో చైర్పర్సన్ తాడి బోయిన రాధిక అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అజెండాలోని తొలి అంశం చదివిన వెంటనే వైసిపి, టిడిపి కౌన్సిలర్లు అధికారులపై మాటల యుద్ధం చేశారు. ముఖ్యంగా గత సమావేశంలో పెండింగ్ పనుల వివరాలు, బిల్లులకు సంబంధించిన ప్రతి అంశం స్పష్టంగా తెలియజేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని, ఆ మేరకు లెక్కలు చూపిన తరువాతే అజెండాలోని అంశాలను ప్రస్తావించాలని అడ్డు తగిలారు. టిడిపి కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి మాట్లాడుతూ 9వ నెలలో ఇతర ఖర్చులు అంటూ రూ.13 లక్షలు చూపారని దానికి లెక్కలు కమిషనర్ కచ్చితంగా చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. కమిషనర్ బదులిస్తూ ప్రతి అంశాన్ని ఈ రోజే లెక్క చూపుతానంటూ బదులిచ్చారు. బుర్రిపాలెం రోడ్డులోని రైతు బజార్‌లో నూతనంగా నిర్మించే షాపుల కోసం రూ.32 లక్షలు కేటాయించటం ఏమిటని వైసిపి కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, టిడిపి కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. తక్షణమే దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చైర్పర్సన్ వారికి బదులిచ్చారు.

ఇంజనీరింగ్ విభాగం పనితీరుపై ఆగ్రహం

ఇంజనీరింగ్ విభాగంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పనులు పూర్తై నెలలు దాటుతున్నా నేటికి బిల్లులు కూడ పరిష్కరించలేకపోతున్నారని వైసిపి కౌన్సిలర్‌లు తాడిబోయిన రామయ్య, పేరం సంజీవరెడ్డి, టీడీపీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్‌లు పనులు చేసేందుకు ముందుకు రావటం లేదన్నారు. అధికారుల తీరుపై పలుమార్లు ప్రశ్నించినా ప్రక్షాళన లేకపోవడం బాధాకరమన్నారు. ఎట్టికేలకు స్పందించిన ఇంచార్జ్ ఎంఈ ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక నుంచి అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను నిబంధలకు అనుగుణంగా సకాలంలో పెట్టి ఆమోదిస్తామని స్పష్టం చేశారు. పూలే కాలనీలో మంచి నీటి సమస్య అధికంగా ఉందని, దానిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని 11వ వార్డు కౌన్సిలర్ కఠారి రత్నకుమారి కోరారు. వచ్చే నెలలో పైప్‌లైన్ పనులు ప్రారంభించి పనులు పూర్తి చేయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అలాగే 27వ వార్డు పరిధిలోని డొంక రోడ్డులో మంచినీటి సమస్య ఉందని, దానిని పరిష్కరించాలని టీడీపీ కౌన్సిలర్ బోయపాటి అరుణ కోరారు. పాత పైప్ లైన్ పాడైపోయిందని, కొత్త పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎఇ సునీల్ తెలిపారు. అమరావతిప్లాట్స్‌లోని పలు రోడ్లలో ప్యాచ్ వర్కులు చేయాలని 31వ వార్డు కౌన్సిలర్ గోగిరెడ్డి మానసారెడ్డి కోరారు. టెండర్లు పిలచి పనులు ప్రారంభిస్తామని ఎఈ సూరిబాబు తెలిపారు. దీంతో సాధారణ సమావేశం లోని 79 అంశాలలో మొదటి అంశం మినహా మిగిలినవి, అత్యవసర సమావేశంలో 13 అంశాలను ఆమోదించినట్లు చైర్పర్సన్ ప్రకటించారు. సమావేశంలో వైస్‌చైర్మన్‌లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, పలువురు కౌన్సిలర్‌లు, కోఅప్షన్ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ విఎం లక్ష్మిపతిరావు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పనిచేయని అధికారులను మార్చుకునే అవకాశం కల్పించాలి

కౌన్సిల్‌లో అధికారులకు, కౌన్సిలర్లకు మధ్య జరిగిన వాదోపవాదాల అనంతరం కౌన్సిల్‌కు ఉన్న విస్తృత అధికారాల మేరకు పనిచేయని అధికారులను మార్చుకునే వీలుందని, దానికి అనుమతినివ్వాలని కోరుతూ టిడిపి, వైసిపి, వైసీపీ నుంచి జనసేనకు మారిన కౌన్సిలర్లు చైర్ ర్సన్ కు వినతిపత్రం సమర్పించారు.

ఉద్యోగులపై వైసిపి కౌన్సిలర్ ఘాటు విమర్శలు

కౌన్సిల్ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగంలో పెండింగ్ బిల్లులపై వైసిపి కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి విచక్షణారహితంగా మాట్లాడారు. కుంటి, గుడ్డి వారు ఉద్యోగాలలో ఉంటే పనులు ఎలా సాగుతాయని అనగానే, చైర్పర్సన్ దానిని ఖండించారు. ఉద్యోగులపై చులకన భావం తగదన్నారు. కౌన్సిల్ అనంతరం కూడా కౌన్సిలర్ వ్యాఖ్యలపై ఉద్యోగులలో చర్చ జరిగింది. దీనిపై సంజీవరెడ్డి వివరణ కోరగా ఉద్దేశపూర్వకంగా ఎవరిని అనలేదని, గతేడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లుల కోసం ఇంజనీరింగ్ విభాగం చుట్టూ తిరిగామని, సంబంధిత అధికారులు పనులు చేయకపోగా కనీసం సమాధానం చెప్పట్లేదని దానిపై విసుగు చెంది విమర్శించానన్నారు. పనిచేయని అధికారులు అవసరం లేదంటూ వ్యాఖ్యానించారు.

అన్న క్యాంటిన్‌ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

అన్న క్యాంటీన్లలో ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా చూడాలని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను, అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. శనివారం అమరావతి రోడ్డులోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు వస్తున్న ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం అందించడానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఆయా క్యాంటీన్ల వద్ద లైట్లు, తాగునీటి ఏర్పాట్లు, మొక్కలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏమైనా మరమత్తులు ఉంటే ఎప్పటికప్పుడు చేయాలని, క్యాంటీన్ల పరిశీలనకు నోడల్ అధికారులను కూడా నియమించామని తెలిపారు. అక్షయ పాత్ర సిబ్బంది కూడా క్యాంటీన్ పరిశుభ్రతలో భాధ్యతగా ఉండాలన్నారు.


సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న శివ సాంబిరెడ్డి

జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - తెనాలి

జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు శనివారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జొన్న నూర్పిడి ముమ్మరంగా సాగుతుందని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వ్యాపారులు కొనుగోలు చేయకపోవటం వలన రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జొన్న క్వింటాళ్ల రూ.3421 మద్దతు ధర నిర్ణయించగా, దళారులు కేవలం రూ 1900 కే కొనుగోలు చేయటంతో రైతు రూ.1521 నష్టపోతున్నారన్నారు. సగటున ఎకరానికి 25 క్వింటాళ్లు దిగుబడి వస్తే రైతు దళారుల చేతిలో నష్టపోయే మొత్తాన్ని అంచనా వేయవచ్చునన్నారు. ఖరీఫ్‌లో ధాన్యానికి కూడా ప్రభుత్వం రూ.1740 మద్దతు ధరగా ప్రకటిస్తే, దళారులు కేవలం రూ.1350 నుంచి రూ.1400 కు కొనుగోలు చేయడం ద్వారా ధాన్యంలో కూడా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ములక శివకుమారి, పాల రైతు సంఘం నాయకురాలు వి తబిత పాల్గొన్నారు.

సిపిఎం నేత సాంబిరెడ్డి ఆశయాలను యవత అలవర్చుకోవాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి



నివాళులర్పిస్తున్న నాయకులు


సభలో మాట్లాతున్న నేతాజి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఆదర్శ కమ్యూనిస్టు, అలుపెరగని పోరాట యోధుడు సిపిఎం నేత భీమిరెడ్డి సాంబిరెడ్డి ఆశయాలను, లక్ష్యాలను నేటి యువత అలవర్చుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజి తెలిపారు. శనివారం కాజ గ్రామంలో సాంబిరెడ్డి 7వ వర్ధంతి సభ నాయకులు ఉద్దంటి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సాంబిరెడ్డి చిత్రపటానికి నాయకులు వై నేతాజీ, ఈమని అప్పారావు, ఎం రవి, కోటేశ్వరి తదితరులు నివాళులర్పించారు. అనంతరం సభలో వై నేతాజి ప్రసంగించారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై అలుపెరిగిన పోరాటం సాంబిరెడ్డి నిర్వహించారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం , కాజ గ్రామ అభివృది, పుల్లయ్య నగర్‌లో దళితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు, మంగళగిరి పేదలకు ఇళ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహిం చారని తెలిపారు. కమ్యూనిస్టు కార్యకర్తగా కార్యకర్తల ఇబ్బందుల్లో అండగా నిలబడే వారని తెలిపారు. నేడు సాంబిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మతోన్మాదం తోటి ప్రజల మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. విద్యుత్ బిల్లులు పెంచము అని చెప్పి దొడ్డి దారిన ట్రూ అప్ చార్జీలు పేరుతోటి ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నారని విమర్శించారు. అలాగే కార్పొరేట్ సంస్థలైన ఆదానికోసం స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని ఇది సరైనది కాదని స్మార్ట్ మీటర్లు ఆపే వరకు పోరాట నిర్వహిస్తామని తెలిపారు. మంగళగిరి నియోజక వర్గంలో 20వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తానని టిడిపి కూటమి హామీ ఇచ్చిందని ఆచరణలో ఇళ్ల పట్టా ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శిం చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ సాంబి రెడ్డి జీవితాంతం కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి కోసం కృషి చేశారని అలాగే మార్క్సిజం కి కట్టుబడి పని చేశారని తెలిపారు. ప్రతి ఒక్క కమ్యూనిస్టు కార్యకర్త సాంబిరెడ్డి ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకురావాలని కోరారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వటంలేదని, మిర్చి, పెసర, శనగ, పొగాకు పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల తోటి ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆయా పంటలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పి4 డాక్యుమెంట్ విజన్2047 రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్న దనిలో చిన్న, సన్న కారు రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు చోటు కల్పించలేదని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఎస్ .చెంగయ్య, మంగళగిరి పట్టణ కార్యదర్శి వీసం జవహర్ లాల్, దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ తదితరులు ప్రసంగించారు. సభలో నాయకులు సింహాద్రి సుమ, జి .బాబు వరప్రసాద్ ,జి .అజయ్, పి .ప్రసాద్ ,గాదె గోపాల్ రెడ్డి కారుమూరు గోపాల్ రెడ్డి కాజ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11న పవన్ ఇంటికి పంచాయతీ కార్మికుల పాదయాత్ర



మాట్లాడుతున్న చింతల శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు :పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 11న విజయవాడ నుండి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఇంటి వరకూ జరిగే రాష్ట్ర స్థాయి పాదయాత్రను జయప్రదం చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా పంచాయతీ కార్మికుల్ని రాజకీయ కక్షలతో అక్రమంగా తొలగిస్తున్నారని, ఇప్పటి వరకూ జిల్లాలో వందమంది కార్మికుల్ని తొలగించారని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2019లో కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు కోసం ప్రభుత్వం జారీ చేసిన 137, 142, 680 జీవోలు నేటికీ అమలు కావట్లేదని అన్నారు. దీంతో కార్మికులు కుటుంబ పోషణకు సరిపడా ఆదాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు రూ.10వేలు జీతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ చాలా పంచాయతీల్లో రూ.6వేలకు మించి ఇవ్వట్లేదన్నారు. టెండర్ కార్మికులకు టెండర్లు లేకుండానే విధుల్లో కొనసాగించాలని 2015, 2023లో హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా నేటికీ అమలు చేయట్లేదన్నారు. నిత్యం మురికి కూపంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు సంవత్సరాల తరబడి గ్లౌజులు, చెప్పులు, కొబ్బరినూనె, యూనిఫామ్ ఇవ్వట్లేదని, కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 11న విజయవాడలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మే1న మేడే ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి గ్రామంలో పంచాయతీ కార్మికులు జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్లను రద్దు చేయాలని మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిహెచ్ రామారావు అధ్యక్షత వహించగా టి.సంధ్యారాణి, పిల్లి మేనకరావు, ఆర్.సంగమేశ్వరరావు, సిహెచ్.నాగేశ్వరావు, నూతక్కి వీరయ్య తదితరులు పాల్గొన్నారు



విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం నిరసన

ప్రజాశక్తి - మేడికొండూరు : ప్రజలపై పడుతున్న పలు రకాల విద్యుత్ చార్జీల భారాలు తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం డోకిపర్రు విద్యుత్ సబ్‌స్టేషన్ ధర్నానిర్వహించి, అనంతరం పలు డిమాండ్లతో వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి ఏడుకొండలకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బొట్ల రామకృష్ణ మాట్లాడారు. విద్యుత్ ట్రూప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, సెకీ ఒప్పందము రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఆందోళన చేయమని వాళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రారంభించారన్నారు. రాబోయే కాలంలో విద్యుత్ రేట్లు పెంచి స్మార్ట్ మీటర్లు బిగించుటకు ప్రయత్నిస్తే ప్రజలు పెద్ద పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాఖా కార్యదర్శి ఎస్ ఎం భాష,సిపియమ్ స్థానిక నాయకులు ఎండి సాదిక్, ఎం కిషోర్, ఎం అశోక్ రాజు, సురేష ఇంకా తదితరులు పాల్గొన్నారు



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసకళ్యాణ్

విద్యార్థి దశ నుండి చట్టాల పట్ల అవగాహన ఉండాలి

న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్

మాచర్ల : విద్యార్థి దశ నుండి నిజ జీవితంలో మనకు అవసరమైన చట్టాల గురించి తెలిస్తే చట్ట పరిధిలో రక్షణ పొందవచ్చునని మాచర్ల కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి యందలి కెజిబివి స్కూల్ ఆవరణలో పలు చట్టాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి శ్రీనివాసకళ్యాణ్ మాట్లాడుతూ బాల్య వివాహల రద్దు చట్టం, విద్యా హక్కు చట్టం, పోక్సో చట్టం గురించి వివరించారు. సమగ్ర చర్చ అనంతరం ప్రభుత్వం బాల్య వివాహల రద్దు చట్టాన్ని అమల్లోకి తెచ్చినందున ప్రజలు బాల్య వివాహాలను చేయవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాభవాని, ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అప్పలరాజును పరామర్శిస్తున్న తెలుగుదేశం నేతలు

అప్పలరాజును పరామర్శించిన టీడీపీ నేతలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు ఇటీవల అనారోగ్యానికి గురైన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి ఆధ్వర్యంలో టీడీపి నేతలు శనివారం అప్పలరాజును పరామర్శించారు.అప్పలరాజు స్వగృహానికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నేరేటి వీరాస్వామి మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి అండగా ఉంటారని అప్పలరాజుకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, ఆడెపు కోటయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్, గంటా ధనుంజయరావు, మాజీ ఎంపీపీ గన్నేబోయిన వెంకటేశ్వర్లు, గుండెబోయిన గోపిరాజు పాల్గొన్నారు.



శివాలయం సమీపంలో పేరుకుపోయిన చెత్త

పేరుకు పోయిన చెత్త

ప్రజాశక్తి-ముప్పాళ్ల:

మండల కేంద్రంలోని ముప్పాళ్లలో తురకపాలెం గ్రామానికి పోయే రోడ్డులో శివాలయం వద్ద చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దగ్గరలోనే మంచినీటి బావి ఉండడం, మరోపక్క ,ముస్లిం కాలనీ పక్కనే ఉండడం వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో దోమలు బెడద వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే పంచాయతీ సిబ్బంది స్పందించి రోడ్ల వెంబడి ఉన్న చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చేసి, మంచి నీటి బావులు, సైడు కాలువల వద్ద క్లోరినేషన్ చేసి దోమల బెడదకు ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించండి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి సొసైటీ పురోభివృద్ధికి తోడ్పడాలని ప్రత్యేక అధికారి ఎంవీ నరసయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సీఈవో శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ మండల మాజీ అధ్యక్షులు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పిఐసి ఎం.వి నర్సయ్య హాజరయ్యారు. సమావేశంలో పలు అంశాల గురించి చర్చించి ఆమోదించారు. నర్సయ్య మాట్లాడుతూ 2014 నుండి 2024 వరకు పది సంవత్సరాలుగా సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తున్న సంఘం సీఈఓ ఆరాధ్యుల శ్రీనివాస రావును అభినందించారు. మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ మాట్లాడుతూ 2025 జనవరి 1నుండి సహకార సంఘ లో నూతనంగా ఆన్‌లైన్ సేవలు ప్రారంభించడం మంచి పరిణామమని



మాట్లాడుతున్న నర్సయ్య

సీఈఓ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పెద కూరపాడు జిడిసిసిబ్యాంక్ మేనేజర్ ఆర్.రవికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస రావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు నిమ్మగడ్డ పూర్ణయ్య, మాజీ పీఏసీ చైర్మన్ నిమ్మగడ్డ సుబ్బారావు, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, కోటాకాళిదాసు, నాగేశ్వరరావు, సంఘం ప్రసాద్, సభ్యులు, కంప్యూటర్ ఆపరేటర్, సేల్స్‌మ్యాన్‌క్లర్క్ సంఘం మల్లేశ్వర రావు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

100 కెవి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైనా ముప్పాళ్ల ముస్లిం కాలనీలో అధిక విద్యుత్ లోడ్ సమస్య వలన విద్యుత్ ట్రాన్స ఫార్మర్ ట్రిప్ కావడంతో విద్యుత్ సమస్య తలెత్తుతుండడంతో ముస్లిం కాలనీలోని విద్యుత్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న 63 కెవి ట్రాన్స ఫార్మర్ మార్చి100 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను అమర్చినట్లు ముప్పాళ్ల మండల విద్యుత్ సంస్థ ఏఈ సుచిత్ర తెలిపారు.ఈ సందర్భంగా ముస్లిం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శిగా మాచర్ల సుందరరావు

ప్రజాశక్తి - మాచర్ల :

రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శిగా మాచర్ల సుందరరావు నియమిస్తూ రాష్ట్ర కమిటి ప్రకటన విడుదల చేసింది. మాచర్లలో సీనియర్ ఎస్సీ నాయకుడు, మాజీ కౌన్సిలర్ సుందరావుకు రాష్ట్రస్థాయి పార్టీ పదవి రావటం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణ రెడ్డికి సుందరరావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉగాది, రంజాన్ రోజుల్లోనూ రిజిస్ట్రేషను

ప్రజాశక్తి - క్రోసూరు

రేపు ఎల్లుండి ఉగాది, రంజాన్ రంజాన్ పండుగ పర్వదినాల్లో కూడా రిజిస్ట్రేషన్‌లో ఉంటాయని క్రోసూరు రిజిస్టర్ మొగిలి.విజయ ప్రసాదరావు తెలిపారు ఆర్థిక సంవత్సరం చివర రెండు రోజులు సెలవు అయినా రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, ఏలాంటి అపరాధ రుసుములు ఉండవని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లోయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక పల్నాడు రోడ్‌లోని లోయోలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 20వ వార్షికోత్సవం ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఉగాది, రంజాన్ వేడుకలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ ప్రసాద్ మాట్లాడుతూ లోయోల ఆంగ్ల మీడియం పాఠశాల 2004లో ఫాదర్ ఎలియాస్ ఆరోక్యా సామి ప్రారంభించారు. అప్పటి నుండి ఎంతోమంది విద్యార్థులు విద్య అభ్యసించి ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. క్రమ శిక్షణ, ఉన్నత విలువలు పెంచే పాఠశాలని, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. బాల శౌరయ్య మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగల విశిష్టత వివరించారు. వివిధ అంశాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. చివరిగా విద్యార్థులు నాటికలు, ఉగాది, రంజాన్ నత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు వీర, మేరీ, శైలజ, రాజేశ్వరి. కమిటీ సభ్యులు, పేరెంట్స్, పాల్గొని అభినందనలు తెలియచేశారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులు

పల్నాడు జూనియర్ కళాశాలలో...

తెలుగు సంవత్సరాది “శ్రీ విశ్వావసునామ సంవత్సర” ఉగాది పండుగను పురస్కరించుకొని ముందస్తుగానే పల్నాడు జూనియర్ కాలేజీలోని విద్యార్థులు పండుగకు ప్రతీకమైన ఉగాది పచ్చడిని అందరికీ పంచుతూ, మామిడి తోరణాలను ఆవిష్కరిస్తూ, సంప్రదాయక అభినందనలు తెలుపుకున్నారు. జీవితంలో సుఖసంతోషాలతో, అన్ని రకాలైన అనుభవాలతో, మంచినీ, చెడులను గ్రహిస్తూ, అత్యున్నత విద్యాభ్యాసాలతో, కీర్తి ప్రతిష్టలు పొందుతూ, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ పఠాన్ నాగూర్ వలి, ప్రిన్సిపాల్ శివ భాస్కర్, అధ్యాపకులు రబ్బాని, కాశి, అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు వెంకటనారాయణ, ఆంజనేయ శాస్త్రి మస్తాన్ వలి పాల్గొన్నారు.



పల్నాడు జూనియర్ కళాశాలలో

కృష్ణవేణిలో ఉగాది సంబరాలు



కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ :

పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, డైరెక్టర్ డాక్టర్ సదాశివరాజు మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనం ఉగాది అని, తీపి, చేదు, కష్టం, సుఖం, కలయికే జీవితమన్నారు. కష్టసుఖాలు మరిచి అందరూ ఎనలేని ఆనందంతో జీవించాలని పాఠశాల విద్యార్థులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉగాది పచ్చడి అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమేళాకు భారీగా దరఖాస్తులు

ప్రజాశక్తి అచ్చంపేట

అచ్చంపేట మండల పరిధిలోని 22 గ్రామపంచాయతీలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం 164 యూనిట్లను సబ్సిడీ రుణాలను మంజూరు చేసినట్లు ఎంపీడీవో కే.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు నిర్వహించారు. కార్యక్రమానికి 350 మంది లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుదారులు పెట్టుకున్న యూనిట్ల గురించి అచ్చంపేటలోని ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సెంట్రల్ బ్యాంక్ మేనేజర్లు దరఖాస్తుదాలను వారి యూనిట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

శ్రీ పద్మావతి హైస్కూల్ ఉపాధ్యాయుడికి జాతీయ ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి - క్రోసూరు



అవార్డు గ్రహీత సిలార్స

క్రోసూరులో శ్రీపద్మావతి హైస్కూల్‌లో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న సిలార్సను డాక్టర్ బి .ఆర్ అంబెడ్కర్ జాతీయ ప్రతిభ అవార్డుకు సదరన్ ప్రవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఆర్గనైజేషన్ ఎంపిక చేసింది. అంబెడ్కర్ జయంతి ఉత్సవాలు పురస్కరించు కొని ఏప్రిల్ 13 న గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే వేడుకలో షేక్ సిలార్సను సదరన్ ప్రవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఆర్గనై జేషన్ ప్రతినిధులు సత్కరించా రన్నారని తెలిపారు. అంబెడ్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక అయినా షేక్ సిలార్సని పాఠశాల డైరెక్టర్ మక్కెన గోవర్ధన రావు, మక్కెన పద్మావతి ఉపాధ్యాయులు అభినందించారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసకళ్యాణ్

ప్రణాళిక తయారీపై శిక్షణ తరగతులు

ప్రజాశక్తి పెదకూరపాడు

గ్రూపుల ఆర్థిక విధివిధానాలపై మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించ నున్నట్లు ఏపీఎం సునీత అన్నారు. మండలంలో ఉన్న 36 గ్రామ సమాఖ్యలలో ఐదుగురు చొప్పున ఎనిమినేటరును గుర్తించి మండలంలో ఉన్న 1135 గ్రూపులకు విధివిధానాలపై ప్రణాళిక తయారీపై అవగాహన కల్పించేందుకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ రామ, జిల్లా స్పెషల్ ఆఫీసర్ మూర్తి జిల్లా సమాఖ్య అధ్యక్షులు రజనీ సెక్రటరీ నాగలక్ష్మి జిల్లా యాంకర్ పర్సన్ జీవన్ మండల సమాఖ్య అధ్యక్షురాలు శివరంజని ఆధ్వర్యంలో మొదటి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి 60 మంది హాజరయ్యారు. సిబ్బంది, సీసీలు పాల్గొన్నారు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అమరావతి

ఈ రోజు ఉదయం6:30 గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు అమరావతి సిఐ అచ్చయ్య తెలియజేశారు. వయస్సు సుమారు 50 సంవత్సరాలు ఎత్తు 5.5 అడుగులు రంగు- నలుపు, తెల్లని జుట్టు తెల్లని గడ్డం షర్టు- లైట్ పసుపు పచ్చ కలర్ ఫుల్ హాండ్స్ వేసుకుని ఉన్నాడని తెలిపారు. రెండు రోజుల కిందట అమరావతి వచ్చినట్టు చుట్టుపక్కల వారు చెప్తున్నారు. పై వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే అమరావతి సీఐ-9440796217, అమరావతి ఎస్ఐ-8555960221 నెంబర్లకు తెలియజేయాలన్నారు.

28 మందికి ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురికి ఉగాది పురస్కారాలు దక్కాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విజయవాడలో నిర్వహించే ఉగాది పురస్కారాలలో రెండు జిల్లాలకు చెందిన 28 మందికి అవకాశం దక్కింది. సేవా రంగంతోపాటు విద్య, వైద్య, రచనలు, సాహిత్యం, కళలు, జర్నలిజం తదితర రంగాలకు చెందిన వారికి ఉగాది పురస్కారాలను ప్రకటించారు. ఉండవల్లికి చెందిన జర్నలిస్టు సయ్యద్ నశీర్ అహ్మద్, ఐఎఎస్ అధికారి ఎన్ .ముక్తేశ్వరరావు (బాపట్ల), మన్నే శ్రీనివాసరావు (రేపల్లే), బొర్రా గోవర్ధన్ (నగరం), కాజా వెంకట సుబ్రమణ్యం (కొరిటపాడు), కావూరు సత్యనారాయణ, సోమంచి విజయ్‌కుమార్ (గుంటూరు), కాటూరి వెంకటేశ్వరరావు (తెనాలి), యల్లప్రగడ సౌభాగ్య కృష్ణేశ్వరరావు (గుంటూరు), రాయన గిరిధర్ గౌడ్ (వడ్లమూడి), సిహెచ్ మస్తానయ్య , డాక్టరు ఓరుగంటి వెంకట రమణ (గుంటూరు), అలపర్తి వెంకట సుబ్బారావు (తెనాలి), చిట్టినేని లక్ష్మీనారాయణ (మేడికొండూరు), పొత్తూరు రంగరావు (గుంటూరు), వి.నాగరాజ్య లక్ష్మీ (అమృతలూరు), వేంపల్లే షరీఫ్ (తాడేపల్లి), ఇనగంటి లావణ్య (తెనాలి), రాజశ్రీ (పిడుగురాళ్ల), ఏ. రాజా హుస్సేన్ (నందివెలుగు), రొక్కం కామేశ్వరరావు (గుంటూరు), పోతిన శ్రీనివాసరావు (పల్నాడు), గోరంట్ల సింగర కొండయ్య (చిలకలూరిపేట), నలక శ్రీనివాస రావు (గుంటూరు), డాక్టర్ గోళ్ల రామకృష్ణ (గుంటూరు), అవ్వారు శ్రీనివాసరావు (మంగళగిరి),. మురికిపూడి దేవపాల్ (గుంటూరు), జాస్తి వీరాంజనేయులు (గుంటూరు) తదితరులకు సిఎం చంద్రబాబు నాయుడు ఉగాది పురస్కారాలను ప్రదానం చేయనున్నారు.

నల్లపాడు చెరువును అభివృద్ధి చేస్తాం : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



చెరువు మ్యాప్‌ను పరిశీలిస్తున్న పెమ్మసాని, బూర్ల

స్థానిక నల్లపాడులో 93 ఎకరాల చెరువును పూడిక తీయించి అభివృద్ధి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ప్రత్తిపాడు శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇరిగేషన్, రెవెన్యూ, జీఎంసి అధికారులతో కలిసి నల్లపాడు చెరువుని తనిఖీ చేసి, మ్యాప్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నల్లపాడు చెరువులో 93 ఎకరాలను 30-40 ఏళ్లుగా పూడికలు తీయకపోవడం వల్ల చెరువు పూడుకు పోయిందన్నారు. డివిజన్ కార్పొరేటర్, ప్రజలు తమకు చెరువు అభివృద్ధి చేయాలని పలుమార్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. డ్రైనేజ్ సమస్యలు, భూములు ఆక్రమించిన వెంచర్ల సమస్యలు కూడా ఉన్నాయన్నారు. పూడికలను ప్రభుత్వం తరుపున కాంట్రాక్ట్ ఇచ్చి, తీయిం చడం ద్వారా రూ.10-12 కోట్లు నిధులు సమ కూరే అవకాశం ఉందని, సదరు నిధుల ద్వారా వాకింగ్ ట్రాక్, ప్లేగ్రౌండ్, చెరువులో నీటి నిల్వ పెంచడం చేస్తామన్నారు. త్వరలో చెరువుని అభివృద్ధి చేసి, స్థానిక సమస్యలు తీర్చి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని పేర్కొన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గుంటూరు నగరపాలక సంస్థలోని విలీన గ్రామాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టామన్నారు. ఇప్పటి వరకు రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై దృష్టి సారించామని, ఇక నుండి ఆయా ప్రాంతా ల్లోని చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటా మన్నారు. భాగంగా వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం వచ్చేలా కృషి చేస్తామన్నారు. నల్లపాడు చెరువులో షుమారు 4.5 ఎకరాలు దళితులు సాగు చేసుకుంటు న్నారని, ముందుగా సర్వే చేపట్టిన తర్వాత వారి జీవనోపాధికి భంగం కల్గకుండా తదుపరి చర్యలు తీసుకుంటా మన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నల్లపాడు చెరువుని సమగ్రంగా సర్వే చేయిస్తామన్నారు. చెరువు అభివృద్ధి ద్వారా నల్లపాడు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగుతాయని తెలిపారు. చెరువు పరిసరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్ల అనుమతులను పరిశేలించి నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించా మన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు చల్లా రాజ్యలక్ష్మీ, బి.స్మితపద్మజ, జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు, ఇరిగేషన్, రెవెన్యూ, తురకపాలెం పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



పూజారులకు నూతన వస్త్రాలు అందచేస్తున్న టిడిపి నాయకులు

ఉగాది సందర్భంగా పూజారులకు నూతన వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఉగాది పండుగను పురస్కరించుకొని, మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో యంటియంసి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలోని వివిధ దేవాలయాలలో పని చేసే పూజారులకు శనివారం టిడిపి నాయకులు నూతన వస్త్రాలను పూజారులకు అందజేశారు. అనంతరం గ్రామంలోని మసీదు సెంటర్ వద్ద టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్‌రావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, వడ్డేశ్వరం అబ్రహం, జోరుగా దాసు, కామినేని మౌనిక, కాటగడ్డ లక్ష్మి, గుంపెన నాగేశ్వరరావు, కొడవటి సురేష్, కంచర్ల కోటేశ్వరరావు, పాకనాటి మధు, ఎర్రం శెట్టి గణేష్, కాట్రగడ్డ గోపాలకష్ణయ్య, శివయ్య పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే 'ధూళిపాళ్ల'

ప్రజాశక్తి చేబ్రోలు మండలంలోని వడ్లమూడి గ్రామంలో పవిత్ర రంజాన్ సందర్భంగా మండల మైనారిటి సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ సలాం పవిత్ర రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దువా, ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడికొండూరు నరేష్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ దావత్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ హెన్రీ క్రిస్టినా మరియు గుంటూరు తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మోహిసిన్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెం కట రామరాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ జానీ (బడే) గారు,మండల ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మినారాయణ, నియోజకవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అహ్మద్ అలీ, ఎక్స్. ఎంపీపీ ఖాదర్ భాషా ,రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వీరంకి రంగారావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో చలపతిలో బయోటెక్నాలజీ ఫార్మసీ అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సాంబశివరావు, రామారావు

అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ(ఎబిఎపి), చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటి కల్స్ సైన్సెస్ సంయుక్తంగా కలసి డిసెంబర్ 18 నుండి 20వ తేదీ వరకు 'ఇంటిగ్రేటి ంగ్ టెక్నాలజీ విత్ హెల్త్‌కేర్ ఫార్మాసిటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్ అండ్ బయోమెడికల్ సైన్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎబిఎపి జనరల్ సెక్రెటరీ డాక్టర్ కెఆర్ఎస్ సాంబశివరావు, చలపతి ఫార్మసీ కాలేజి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శనివారం కళాశాలలో వారు సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. 2007లో స్థాపించిన ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం బయో టెక్నాలజీ, ఫార్మసీ రంగాలలో విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం అని తెలి పారు. అలాగే శాస్త్రవేత్తలకు ఆధునిక సమస్యలపై చర్చించడం సభ్యుల పరస్పర సంబంధాలను పెంపొందించేందుకు, వార్షిక సమావేశాలను నిర్వహించ డానికి, యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం, పరిశోధన ఫలి తాలను ప్రచురించడం వంటివి ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందన్నారు. బయోటె క్నాలజీ, ఫార్మసీకి సంబంధించిన విభాగాల్లో ప్రతిభావంతులకు ప్రతిష్టాత్మక లైఫ్‌టైమ్ అవార్డులు, ఫెలో అవార్డులు ప్రదానం చేయటం జరుగుతుందని, బయోటెక్నాలజీలో జీవితకాల సాధన పురస్కారం, ఫార్మసీలో జీవితకాల సాధన పుస్కారం, ప్రతిభావంతమైన పారిశ్రామిక బయోటెక్నాలజిస్టు అవార్డు, నానోసైన్స్, టెక్నాలజీలో అధునాతన పరిశోధనలకు ఎబిఎపి గోల్డ్ మెడల్, ఎబిఎపి సీనియర్ సైంటిస్ట్ అవార్డులు కూడా ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. కావున ఎబిఎపి 2025 అవార్డుకు నామినేట్ చేయదలచిన వారు www.abap.co.in వెబ్సైట్ నుండి అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకుని, 2025 అక్టోబర్ 31లోగా kosagisharaf 1956@gmail.com కు పంపించాలన్నారు. ఈ అంత ర్జాతీయ సదస్సులో ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను ఉంటాయని, వీటికి సంబంధించిన ఆబ్‌స్ట్రాక్ట్‌ను 2025 నవంబర్ 10లోగా conferenceclpt@gmail.comకు పంపించాలని, కాన్ఫరెన్స్‌లో పాల్గొన దలచిన వారు నవంబర్ 24లోగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు.


రక్తదాతలు

ప్రజాశక్తి చేబ్రోలు

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణదాతగా నిలిచిన మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ రక్త దాతలు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పేషెంట్ ఆపరేషన్ అవసరం నిమిత్తం ఓం పాజిటివ్ బ్లడ్‌ను సంస్థ సభ్యుడు తిరుమల శెట్టి శ్రీనివాస్ 6వ సారి రక్తదానం చేశారు. అతని స్నేహితుడు తుమ్మ వీరాంజనేయులు కూడా ఐదవసారి ఈ సందర్భంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు సంస్థ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమా శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్




వీపురి జయారావు

సిపిఎం అభిమాని వీపురి జయారావు (65) మృతి చెందారు. ఆయన వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. శనివారం గ్రామంలో వ్యవసాయ కూలీకి వెళ్లి అక్కడే అకస్మి కంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం మండల నాయ కులు వల్లూరు భారతి మాట్లాడుతూ గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలలో ఎర్రజెండా భుజాన పెట్టుకొని ముందు ఉండేవారు అని, పార్టీ ఆఫీసు నిర్వహణ చూస్తూ, నిబద్ధత కలిగిన కార్యకర్తగా ఉండేవారు అన్నారు నివాళులు అర్పించిన వారిలో పార్టీ సభ్యులు వీపురి గోపాలరావు, పల్లెకొండ సుగుణకుమార్, బుర్రముక్క పిచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి సాంబశివరావు ఉన్నారు.

కెఎల్‌యులో ముగిసిన జాతీయ స్థాయి ఈత పోటీలు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్



జెండా ఊపి ఈత పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జాతీయ స్థాయి ఈత పోటీలు శనివారం ముగిసాయి. అంతర్జాతీయ ఈత కారిణి గోలి శ్యామల ముఖ్య అతిథిగా, గౌరవ అతిథి మాదల భరత్ కుమార్ పోటీలను ప్రారంభించారు. కెఎల్ వర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ వంద మీటర్ల దూరం 100మీ ఫ్రీస్టైల్ పురుషుల విభాగంలో ఎంవిహెచ్ ఎస్ఎస్ నుండి జి.సంపత్ కుమార్ యాదవ్ ప్రథమ, కెఎల్ హైదరాబాద్ నుండి సాయి నిహార్ ద్వితీయ, ఎస్ఆర్ ఎం యూనివర్శిటీ నుండి శరణ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. బ్యాక్‌స్ట్రోక్ వంద మీటర్లు పురుషుల విభాగంలో కెఎల్ హైదరాబాద్ నుండి సాయి నిహార్ ప్రథమ స్థానంలో నిలిచారు. సీతాకోకచిలుక వంద మీటర్లు పురుషుల విభాగంలో ఎస్ఆర్ ఎం యూనివర్శిటీ నుండి శరణ్ కె ప్రథమ స్థానంలో నిలిచారు. ఫ్రీస్టైల్ రిలే నాలుగు వందల మీటర్ల దూరం బాలికల విభాగంలో ఎస్ఆర్ఎం యూనివర్శిటీ నుండి రక్షణ ఆర్ ప్రథమ స్థానం సాణతించగా పురుషుల విభాగంలో ఎస్ఆర్ఎం యూనివర్శిటీ నుండి ఎం.శివహరి, టి.మోనిష్ కుమార్, కె.జయసూర్య,కె.శరణ్ ప్రథమ స్థానాలు సాదించారు. కెఎల్‌యు నుండి సాయి నిహార్ , కెకె.జార్జ్, పి.కౌషిక్ ఆదిత్య, డి.గిరీష్ ద్వితీయ స్థానాలు సాదించారు. విఐటి చెన్నై నుండి సర్వేపల్లి కష్ణప్రణవ్, నిర్మల్ కుమార్ ఆర్యె, బిఎస్.దేవ్ దర్శన్, మానస్ ఇండోర్ తృతీయ స్థానాలు దక్కించు కున్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, బహుమతి రూ.2వేలు అంద జేశారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థ సారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్థి సంక్షేమ విబాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ పాల్గొన్నారు.

ఓబిసిల పోరాటం ఆగదు : కేశన

ప్రజాశక్తి - మంగళగిరి

దేశవ్యాప్తంగా జనగణనతో పాటే కులగణన నిర్వహించి, వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీల జనాభా దామాషా మేరకు చట్టసభలలో రిజర్వేషన్‌లు ఇవ్వాలని, బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసే వరకు ఓబీసీల పోరాటం ఆగదంటూ ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శనివారం పేర్కొన్నారు. ఓబీసీల ప్రధాన డిమాండ్లపై ఏప్రిల్ 2న, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్రంలోని ఓబిసిలంతా తరలి రావాలని వారు కోరారు. అధికారంలో లేనప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు మరో మాటగా ప్రధాన రాజకీయ పార్టీల వైఖరులు ఉంటున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఓబీసీల "పోరు గర్జన "పేరుతో ఏప్రిల్ 2న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన ధర్నాతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఢిల్లీకి ప్రత్యేక రైళ్లలో రాష్ట్రంలోని ఓబీసీలంతా తరలి వెళ్లేందుకు సమాయత్తం కావాలని శంకరరావు పిలుపునిచ్చారు.



సుమతికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

గుండెపోటుతో డోకిపర్తి సుమతి కన్నుమూత

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

యంటియంసి పరిధిలోని ప్రాతూరు గ్రామంలో డోకిపర్తి సుమతి (37) శనివారం తెల్లవారు జామున ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఆమెకు భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సుమతి మామ డోకిపర్తి కోటయ్య సిపియం సీనియర్ నాయకుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా గ్రామంలో పని చేస్తున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి ప్రాతూరు గ్రామంలోని సుమతి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపియం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం ప్రాతూరు గ్రామ కార్యదర్శి డోకిపర్తి రాజేంద్రబాబు, నాయకులు డోకిపర్తి కోటయ్య, బుర్రారాజు, మిరియాల కోటేశ్వరరావు (ఏఇ), రజకవృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు దావులూరు శ్రీనివాసరావు, మరియబాబు, వైసిపి నాయకులు జంగం రత్తయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నేడు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్-గుంటూరు' వారి ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలలో భాగంగా చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 500 మంది పేద విద్యార్థులకు నేడు గుంటూరులో రూ.30 లక్షలు ఉపకార వేతనాలు పంపిణీ చేయనున్నట్లు తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీస్‌చంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్, కృష్ణ దేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్డ్ ట్రస్టీ తులసి రామచంద్ర ప్రభు పాల్గొని ఉపకార వేతనాలు పంపిణీ చేస్తారని తెలిపారు.



వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులు

విజ్ఞాన్స్‌లో కోటక్ బిజ్‌ల్యాబ్స్ జీటీఎం, ఫండింగ్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టీబీఐ, టీ-హబ్ సంయుక్త ఆధ్వర్యంలో కోటక్ బిజ్‌ల్యాబ్స్ జీటీఎం (గో-టు-మార్కెట్) అండ్ ఫండింగ్ వర్క్‌షాప్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్స్ వ్యూ ఫౌండర్ అరుణ్ చిన్నస్వామి మాట్లాడుతూ స్కేలబుల్ టెక్ ఉత్పత్తులు రూపొందించాలంటే సరైన ప్లానింగ్, మంచి ఆర్కిటెక్చర్, క్లౌడ్ సొల్యూషన్స్, డేటాబేస్ ఆప్టిమైజేషన్ కీలకమన్నారు. స్టార్టప్ స్థాయిలో సరైన పద్ధతులు అనుసరిస్తే భవిష్యత్తులో టెక్నాలజీ ఉత్పత్తులను సులభంగా స్కేల్ చేయొచ్చన్నారు. మీవ్యాపారం పెరుగుతున్నప్పుడు, టెక్ ఉత్పత్తులు కూడా ఆపెరుగుదలకు తగ్గట్టుగా స్కేల్ కావాలన్నారు. కానీ స్కేలబుల్ టెక్ ఉత్పత్తులు నిర్మించడం సులభమైన పని కాదని, సరైన ఆర్కిటెక్చర్, మైక్రోసర్వీసెస్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటాబేస్ ఆప్టిమైజేషన్ లాంటి అంశాలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. స్కేలబుల్ టెక్నాలజీ ఉత్పత్తులు అంటే ఎక్కువ మంది యూజర్లకు, ఎక్కువ డేటాకు, ఎక్కువ ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు లేకుండా సరిగ్గా పనిచేసే విధంగా డిజైన్ చేసిన సిస్టమ్స్ అని అన్నారు. ఇవి పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేలా రూపొందించబడతాయని తెలిపారు. గ్రోత్ స్ట్రాటజిస్ట్, అస్సెల్ ఫోర్జ్ ఫౌండర్ సందీప్‌సిన్హా మాట్లాడుతూ ఒక ఉత్పత్తిని గానీ సేవను విపణిలోకి తీసుకెళ్లే విధానాన్ని గో-టు-మార్కెట్ (జీటీఎం) వ్యూహం అని అంటారని తెలిపారు. ఇది వ్యాపార విజయంలో చాలా ముఖ్యమైనదని, సరైన వ్యూహాన్ని అనుసరించడం వల్ల మార్కెట్లో ఉత్పత్తి శక్తివంతంగా నిలబడటమే కాకుండా, పోటీదారులను సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, దేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి స్టార్టప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్వీయ ఆలోచన పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న పవన్ సతీష్‌కుమార్, హాజరైన విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి పూర్తిగా సాంకేతికతపై ఆధారపడకుండా, స్వీయ ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఎల్ఎల్‌పి టెక్నాలజీ కన్సల్టెంట్ సీనియర్ మేనేజర్ పవన్ సతీష్ కుమార్ అన్న వరపు అన్నారు. శనివారం ఆర్‌వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజీలో 'థింక్ లైక్ ఏ క్లౌడ్, యాక్ట్ లైక్ ఎఐ' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈసెమినార్‌లో సతీష్‌కుమార్ మాట్లాడుతూ పారిశ్రామల్లో ఎదురయ్యే క్లిష్ట సమస్యలకు కృత్రిమ మేధా, క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా పరిష్కార మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో నూతన ఆవిష్కరణలు చేసి వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకోవడం తప్పనిసరని సూచించారు. ఏఐ అన్ని రంగాలపై ప్రభావాన్ని చూపిస్తున్న నేపథ్యంలో, దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఏఐతో అన్ని రంగాలల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు దివ్వెలకు పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు



అనిల్‌కుమార్‌ను పురస్కారం అందచేస్తున్న యోహాన్ తదితరులు

విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కార కార్యక్రమంలో పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణానికి చెందిన కవి, రచయిత అనిల్ కుమార్ దారివేముల రచించిన వెలుగు దివ్వెలు ఉగాది పురస్కారాన్ని గెలుపొందింది. ఈ సందర్భంగా గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ అధ్యక్షులు పెద్దిటి యోహాన్ మాట్లాడుతూ సాహిత్య విలువలు, సామాజిక స్పృహలను కలిగిన గ్రంథాలను ఉగాది పురస్కారాలకు ఎంపిక చేశామని, కవి అనిల్ కుమార్ దారివేముల రాసిన వెలుగు దివ్వెలు అనే వచన కవితా సంపుటి సాహిత్య విలువలతో పాటు సాహిత్యకారులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను సంక్షిప్తంగా ఆవిష్కరించారని తెలియజేసి పురస్కార ప్రదానం చేశారు.

వృథా ప్రయాసగా స్థానిక సంస్థల భేటీలు

వీక్షణం

అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య తగిన సమన్వయం లేకపోవడం వల్ల ఉమ్మడి జిల్లా పరిషత్, గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలు తరచూ వాయిదా పడుతున్నాయి. దీంతో అధికారులు అన్ని పనులు మానుకొని సమావేశంకు సిద్ధం కాగా వాయిదా పర్వం వారికి తలనొప్పిగా మారింది. అంతేగాక లక్షలాది రూపాయిలు అనవసరంగా ఖర్చు అవుతున్నాయి. సమావేశం జరుగుతుందని భావించి అధికారులు ఆహార పానీయాలు, ఇతర సౌకర్యాలకు చేస్తున్న ఖర్చు నిరుపయోగంగా మారుతోంది. నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ఇప్పటి వరకు గత మూడున్నర నెలల్లో నాలుగు సార్లు వాయిదా పడింది. డిసెంబరు 20న సమావేశం అసంపూర్తిగా ముగిసింది. తరువాత జనవరి 4న అర్ధాంతరంగా వాయిదా పడింది. తిరిగి ఇప్పటి వరకు సమావేశం జరగలేదు. శనివారం కౌన్సిల్ బడ్జెట్ సమావేశం ఏర్పాటు చేయగా నిర్దేశిత సమయానికి మేయర్, అధికారులు, టిడిపి కూటమి కార్పొరేటర్లంతా రాకపోవడంతో వైసిపి అభ్యంతరం వ్యక్తం చేసింది. సమావేశం ప్రారంభం అయిన ఐదు నిమిషాలకే వాయిదా వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు, అధికారులు, విజిటర్సుకు ఏర్పాటు చేసిన ఆహార, పానియాలు, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ఖర్చు వృధాగా ముగిసింది. శనివారం టిడిపి ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆలస్యంగా వస్తామని టిడిపి వారి విజ్ఞప్తి మేరకు 11 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినా 12 గంటల వరకు రాకపోవడం వాయిదాకి దారి తీసింది. ముందుగానే అధికారులు పూర్తి సమాచారం తీసుకుని సమావేశం ఏర్పాటు చేసి ఉంటే సమయం, ఖర్చు వృధాకాకుండా ఉండేవి. అలాగే ఈనెల 15న జరగాల్సిన జిల్లా పరిషత్ సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా పడింది. జిల్లా పరిషత్‌లో మొత్తం 54 స్థానాలకు గాను 53 స్థానాలు వైసిపి, శావల్యాపురం స్థానం ఒక్కటే టిడిపి గెలుచుకున్నాయి. 53 మందిలో ఇప్పటి వరకు 11 మంది టిడిపిలో చేరినా ఇప్పటికి జిల్లా పరిషత్‌లో వైసిపికి బలం ఉంది. వైసిపి నుంచి చైర్ పర్సన్‌గా గెలుపొందిన హెనీ క్రిస్టినా ఎన్నికలకు ముందే టిడిపిలో చేరారు. తన భర్తకు తాడికొండ బాధ్యతల నుంచి తప్పించడంతో ఆమె భర్త కత్తెర సురేష్, క్రిస్టినా కలిసి టిడిపిలో చేరారు. ఆ తరువాత ఆమెతో పాటు మరో 11 మంది జెడ్‌పిటిసిలు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఏడాది పాటు మౌనంగా ఉన్న వైసిపి వారు చైర్‌పర్సన్ ఏకపక్ష వైఖరిని తప్పుపడుతూ సమావేశాన్ని బహిష్కరించారు. దీంతో 15వ తేదీన సమావేశం వాయిదా పడింది. మూడు జిల్లాల నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు పనులు మానుకొని సమావేశంకు వచ్చిన వాయిదా నిర్ణయంతో నిట్టూర్చారు. వెనుదిరిగి వెళ్లారు. అలాగే ఇందుకు సంబంధించిన ఖర్చు కూడా వృధాగా అయింది. తిరిగి ఈనెల 29న సమావేశం నిర్వహించాలని, వార్షిక బడ్జెట్ ను ఆమోదించాలని అధికారులు నిర్ణయించారు. తొలుత సమావేశం నిర్వహణకు అనుమతి ఇచ్చిన చైర్‌పర్సన్ ఇదే రోజు టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఉండటం వల్ల సమావేశానికి ప్రజా ప్రతినిధులు రాకపోతే మళ్లీ కోరం ఉండదని వాయిదా వేయాలని అధికారులను కోరారు. బడ్జెట్ సమావేశం తప్పని సరిగా నిర్వహించాలని సిఈవో జ్యోతి బసు పట్టుబట్టినా చైర్‌పర్సన్ వాయిదా వేయించారు. తిరిగి ఎప్పుడు జరిగేది త్వరలో తెలియజేస్తామన్నారు. వైసిపి వారు రాకుంటే టిడిపికి ఉన్న 11 మంది జెడ్‌పిటిసిలతో పాటు టిడిపి కూటమికి చెందిన మొత్తం 17 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపిలు, ఇద్దరు ఎమ్మెల్సీలు తప్పని సరిగా సమావేశానికి హాజరు అయితేనే కోరం ఉంటుంది. మొత్తం 54మంది జెడ్‌పిటిసిలు, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు, 22 మంది ప్రజా ప్రతినిధులు కలిపి 78 మంది సభ్యులకు గాను కోరం ఉండాలంటే కనీసం 26 మంది హాజరు కావాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మళ్లీ భేటికి టిడిపి ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారా లేదా అన్న అంశం చర్చనీయాంశంగా మారింది. అందరికి అభిప్రాయం మేరకు సమావేశం నిర్వహించాల్సి ఉందని లేదంటే మళ్లీ వృధా ప్రయాస అవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. (ఎ.వి.డి.శర్మ)

సుమేధా హైస్కూల్లో ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు



స్థానిక ఎన్‌జిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో శనివారం ముందస్తు ఉగాది, రంజాన్ వేడుకలు నిర్వహించారు. రంజాన్, ఉగాది పండుగల గురించి స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెల అని, ఈనెల్లోనే ఖురాన్ ఆవిర్భవించిందని నమ్ముతారన్నారు. ఉగాది తెలుగు ప్రజల పండుగ అని, తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభం అవుతుందన్నారు. క్రోధి నామ సంవత్సరానికి ముగింపు పలికి, విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్నామని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న హరిప్రసాద్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్టీసి ప్రైవేటీకరణ విధానాలను నిలువరించటానికి ఉద్యోగులు ఐక్యం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గుంటూరు-1 డిపో మహసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయినా విశాఖ ఉక్కు సంస్థను కేంద్రం అమ్మకానికి పెట్టిందని, అక్కడి కార్మికులు మూడేళ్ళుగా ఉద్యమం చేస్తున్నారన్నారు. అదేవిధంగా ఆర్టీసీని కూడా విద్యుత్తు బస్సుల పేరుతో ప్రైవేటు వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఆర్టీసి ఉద్యోగులు ఐక్యంగా ఈ ప్రయత్నాలను నిలువరించాలన్నారు. ఉద్యోగులు, కార్మికుల ఆందోళనకు సిఐటియు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసి విలీనం తర్వాత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయన్నారు. హెల్త్ కార్డులు ఏవిధంగానూ ఉపయోగపడటేదని, ఆర్టీసి ఉద్యోగులకు పాతవిధానంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని, బకాయిలన్నీ చెల్లించాలని, విచ్చలవిడిగా ఇస్తున్న పనిష్మెంట్లు ఆపాలని, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ఫెడరేషన్‌ని బలమైన సంఘంగా నిలబెట్టేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టీవీ జి రవిశంకర్ మాట్లాడుతూ ఆర్టీసీలో ప్రవేశపెట్టనున్న విద్యుత్ బస్సులను ఆర్టీసీల ద్వారానే నిర్వహించాలని కోరారు. పిఆర్సి కమిటీని నియమించాలని, 2023 పిఆర్‌సిని వీలైనంత త్వరగా ఇవ్వాలని, అప్పటివరకు ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిపో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ఎస్.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎంవిఎస్ఆర్ కృష్ణ, ఉపాధ్యక్షులుగా సిహెచ్.శ్రీను, టి.సిహెచ్.ఎస్.రావు, టి.శ్రీనివాసరావు, కె.వి.రెడ్డి, ఉప కార్యదర్శిగా వి.మధుసూదనరావు, జి.జయశ్రీ, పబ్లిసిటీ వి.వి.రెడ్డి, ట్రెజరర్‌గా జి.సుబ్బారావు, ఆర్టీసి వర్కర్ జి.ఆర్.చంద్, కమిటీ సభ్యులుగా కె.రత్నకుమారి, బి.వి.రావు, బి.వి.రాఘవులు, ఏ.ఎస్.రావు, ఎ.ఆర్.ఎస్.రావు ఎన్నికయ్యారు. మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడారు గుంటూరు వన్ డిపో సభ్యులు పాల్గొన్నారు.

ఒంటరిగా పోటీ చేస్తే జెండా ఎగరదు

చంద్రబాబు వ్యాఖ్యలకు అంబటి కౌంటర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి జెండాకి తిరుగులేదని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యంగాస్త్రాలు సంధించారు. 1985 నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా టిడిపి ఒంటరిగా పోటీ చేయలేదని గుర్తు చేశారు. 40 ఏళ్లలో చంద్రబాబు నాయుడు అన్నిపార్టీలతో పొత్తు పెట్టుకున్నారని చెప్పారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తొలుత కమ్యూనిస్టులు, తరువాత బిజెపి, మళ్లీ కమ్యూనిస్టులు, టిఆర్ఎస్, బిఎస్‌పి, మరోసారి బిజెపి, జనసేన ఇలా ఒక్కోసారి ఒకటి రెండు పార్టీలతో పొత్తు పెట్టువారి ఆయా పార్టీల జెండాల మాటున టిడిపి జెండాను ఎగుర వేశారని తెలిపారు. ఏ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకుంటారో... ఎందుకు మళ్లీ విడిపోతారో.. మళ్లీ ఎందుకు కలుస్తారో టిడిపి వారికే తెలియదన్నారు. గెలుపు కోసం తన బద్ధ శత్రువు అయిన కాంగ్రెస్‌తో కూడా పొత్తు పెట్టుకున్న ఘనత టిడిపికి దక్కిందన్నారు. ఓడినా, గెలిచినా తాము ఒంటరిగానే పోటీ చేస్తామని తెలిపారు. ఎన్‌టిఆర్ మృతితోనే నిజమైన టిడిపి చనిపోయిందన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి వెన్నుపోటును నుంచి పుట్టిందన్నారు. ఎన్‌టిఆర్ 1982లో టిడిపిని స్థాపించినప్పుడు చంద్రబాబు కాంగ్రెస్‌లో మంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. ఎన్‌టిఆర్‌పైనే పోటీ చేసి ఓడిస్తానని ప్రగల్భాలు పలికారని తెలిపారు. అవకాశవాద రాజకీయాలతో బతుకుతున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ పేరుతో అసందర్భ వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు లోకేష్ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వైసిపి వారికి వచ్చే సాధారణ ఆరోగ్య సమస్యలను రెడ్‌బుక్ వల్లేనని చెప్పుకొని సంతోషపడుతున్నారని ఎద్దేవా చేశారు. టిడిపికే అవినీతి, అక్రమాలకు వెన్నతో పెట్టిన విద్యగా ఉందన్నారు.